నమస్తే తెలంగాణ
Telangana Today
# నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, బుధవారం 14 ఆగస్టు 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఎప్పుడు ఆమోదం పొందింది?

గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

## ఆగస్టు 11 తరువాయి

**138. తెలంగాణ రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో సకల జనభేరి భారీ బహిరంగ సభ ఎక్కడ నిర్వహించారు?**
ఎ. నిజాం కళాశాల బి. ఓయూ
సి. కాకతీయ విశ్వవిద్యాలయం
డి. తెలంగాణ విశ్వవిద్యాలయం
**జవాబు : ఎ**

**వివరణ :** సకల జనుల భేరి
- 2013, సెప్టెంబర్ 29న హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో తెలంగాణ రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో సకల జనభేరి భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు లక్షలాది మంది వచ్చి విజయవంతం చేశారు.

**2013లో జరిగిన ఇతర సంఘటనలు :**
- 2013, అక్టోబర్ 10న ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఫ్లోరైడ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం దీక్ష నిర్వహించారు.
- 2013,అక్టోబర్ 1 జీవోఎంతో విడివిడిగా పార్టీలు సమావేశమయ్యాయి. 2013,
- అక్టోబర్ 19న జీవోఎంకి టీజేఏసీ తెలంగాణపై నివేదిక ఇచ్చింది.
- 2013, అక్టోబర్ 27న నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో తెలంగాణ విశ్వబ్రాహ్మణ పోరుగర్జన సభ జరిగింది. 2013, అక్టోబర్ 29 తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సంపూర్ణ తెలంగాణ సాధన సదస్సు జరిగింది.
- 2013, డిసెంబర్ 5న రాయల తెలంగాణను వ్యతిరేకిస్తూ 10 జిల్లాల తెలంగాణ కోసం టీజేఏసీ తెలంగాణ బంద్ కార్యక్రమం నిర్వహించింది.
- 2014, జనవరి 17న పదిజిల్లాల తెలంగాణ కోసం టీజేఏసీ సంపూర్ణ తెలంగాణ సాధన దీక్షను ఇందిరాపార్క్ వద్ద నిర్వహించి తెలంగాణ బిల్లులో చేపట్టాల్సిన 13 సవరణలను ఏకగ్రీవంగా ఆమోదించారు. విద్యార్థులు తెలంగాణపై అసెంబ్లీలో వ్యతిరేక చర్చకు నిరసనగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు.
- 2014, జనవరి 26 గాంధీభవన్‌లో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఆంధ్ర సీఎం గో బ్యాక్, సీఎం డౌన్ డౌన్ నినాదాలు చేయడంతో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు.



**139. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ప్రకరణ (ఆర్టికల్) –3లో తెలిపిన 5 అంశాలకు సంబంధించి బిల్లును రాష్ట్రపతి సిఫారసు లేకుండా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టరాదు
2. 18వ రాజ్యాంగ సవరణ ప్రకరణ (1966) ప్రకారం ఆర్టికల్–3కి కొన్ని అంచనాలను చేర్చారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –**
- ఆర్టికల్–3కు జరిగిన రాజ్యాంగ సవరణలు 5వ రాజ్యాంగ సవరణ (1955) ప్రకారం ఆర్టికల్ 3ను కింది విధంగా మార్చారు. ఆర్టికల్ 3లో తెలిపిన 5 అంశాలకు సంబంధించిన బిల్లును రాష్ట్రపతి సిఫారసు లేకుండా పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టరాదు. రాష్ట్రాల్లోని ఏ రాష్ట్రం విస్తీర్ణం గానీ లేదా సరిహద్దులు గానీ లేదా పేరు గానీ మార్పు చేస్తారో సంబంధిత రాష్ట్ర శాసనసభకు దాని అభిప్రాయం తెలుసుకోవడం కోసం బిల్లును రాష్ట్రపతి తగిన గడువును విధిస్తూ పంపవచ్చు. ఈ గడువును కొంత కాలం వరకు పొడిగించవచ్చు. అయితే గడువు పూర్తి అయిన తరువాత కూడా సంబంధిత రాష్ట్ర శాసనసభ బిల్లుపై అభిప్రాయం తెలియజేయకపోతే అప్పుడు ఆ బిల్లును పార్లమెంట్‌లోని ఏదైనా సభలో ప్రవేశపెట్టవచ్చు.
- 18వ రాజ్యాంగ సవరణ (1966) ప్రకారం ఆర్టికల్ 3కి కొన్ని అంచనాలను చేర్చడం జరిగింది.

**140. మొదటి అఖిలపక్ష సమావేశంలో పార్టీల అభిప్రాయాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1.కాంగ్రెస్ కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ ఏర్పాటుకు కాలపరిమితిని పెట్టాలని కోరాడు
2. టీడీపీ – రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి అభిప్రాయం చెప్పకుండా దాటవేసే ధోరణిలో మాట్లాడారు
3. ఎంఐఎం – తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి అభిప్రాయం చెప్పకుండా రాష్ట్రంలో గందరగోళం పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు
4. ప్రజారాజ్యం పార్టీ వెంటనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 2, 3 సరైనది
సి) 3 సరైనది డి) పైవన్నీ సరైనవే
**జవాబు : బి**

**వివరణ –** మొదటి అఖిలపక్ష సమావేశంలో పార్టీల అభిప్రాయాలు
1. టీఆర్ఎస్ – కేసీఆర్, జయశంకర్ వెంటనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలు పెట్టాలని కోరారు.
2. కాంగ్రెస్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ ఏర్పాటుకు కాలపరిమితిని పెట్టాలని కోరాడు. కావూరి సాంబశివరావు సమైక్యాంధ్ర ఉద్యమంలో ప్రధానపాత్ర పోషించాడు. సమైక్యాంధ్ర అనుకూలంగా అభిప్రాయాన్ని వెల్లడించారు.
3. టీడీపీ – రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి అభిప్రాయం చెప్పకుండా దాటవేసే ధోరణిలో మాట్లాడారు. యనమల రామకృష్ణుడు తెలంగాణపై కేంద్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి, తమ అభిప్రాయం అక్కర్లేదని పేర్కొన్నారు.
4. బీజేపీ – బండారు దత్తాత్రేయ, హరిబాబులు ఇద్దరు కలిసి బీజేపీ మొదటి నుంచి తెలంగాణకు అనుకూలంగా ఉందని హోంమంత్రికి చెప్పారు.
5. ఎంఐఎం – తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి అభిప్రాయం చెప్పకుండా రాష్ట్రంలో గందరగోళం పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు.
6. సీపీఐ – నారాయణ, గుండు మల్లేశ్ మొదటి నుంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సీపీఐ సమర్థించిందని, వెంటనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.
8. సీపీఎం – ఈ పార్టీ మొదటి నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించింది. ఆంధ్ర నాయకుడైన బీవీ రాఘవులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించారు. తెలంగాణ నాయకుడైన జూలకంటి రంగారెడ్డి తెలంగాణకు అనుకూలంగా అభిప్రాయాన్ని వెల్లడించారు.

**141. ఆంటోని కమిటీ సిఫారసుల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 15 సంవత్సరాల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలి.
2. జీహెచ్ఎంసీ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రాంతాలు ఉమ్మడి రాజధానికి సరిహద్దులుగా ఉండాలి
3. పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించాలి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 2, 3 సరైనది
సి) 3 సరైనవి డి) 1, 2, 3
**జవాబు : బి**

**వివరణ –**
**ఆంటోనీ కమిటీ సిఫారసు :**
1. హైదరాబాద్ ప్రాంతంలో స్థిరపడిన ఆంధ్ర ప్రాంతం వారి అపోహలను, భయాలను పరిగణనలోకి తీసుకొని 10 సంవత్సరాల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలి.
2. జీహెచ్ఎంసీ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రాంతాలు ఉమ్మడి రాజధానికి సరిహద్దులుగా ఉండాలి.
3. ఆదాయ వనరులు, జలాల పంపిణీ, విద్యకు సంబంధించిన పలు అంశాలను రాష్ట్ర విభజన బిల్లులో ప్రస్తావించాలి.
4. పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలి. పర్యావరణం, పునరావాసం సమస్యలను పరిష్కరించి పూర్తి చేయాలి. 2013, ఆగస్టు 24న ఢిల్లీలో భారతీయ మీడియా సెంటర్ ప్రారంభోత్సవ సభలో పాల్గొన్న సోనియాగాంధీ త్వరలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని మరోసారి ప్రకటించింది. తదనంతరం 2013, ఆగస్టు 25న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి చంచల్‌గూడ జైల్‌లో రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. 2013, ఆగస్టు 27న ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

**142. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 2014, ఫిబ్రవరి 20న లోక్‌సభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది
2. 2014, ఫిబ్రవరి 22న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : డి**

**వివరణ :** తెలంగాణ బిల్లు ఆమోద క్రమం
2012, డిసెంబర్ 28న కేంద్ర హోంశాఖ మంత్రి సుశీల్ కుమార్ షిండే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు
- 2013, జూలై 11న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమస్యపై కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశం 2013, జూలై 30న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ఏకగ్రీవంగా ఒక తీర్మానం
- 2013, ఆగస్టు 5న ఆర్థిక మంత్రి చిదంబరం తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని పార్లమెంట్‌లో ప్రకటన
- 2013, ఆగస్టు 6న ఆంటోని కమిటీని నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2013, అక్టోబర్ 3న కేంద్ర హోంశాఖ రూపొందించిన తెలంగాణ నోట్‌ను కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది.
- 2013, అక్టోబర్ 8న ఏకే ఆంటోని చైర్మన్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ – జీవోఎం ఏర్పాటు 2013, డిసెంబర్ 5న కేంద్ర కేబినెట్ తెలంగాణ ముసాయిదా బిల్లును ఆమోదించింది. 2013, డిసెంబర్ 11న రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ తెలంగాణ ముసాయిదా బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి పంపారు.
- 2014, ఫిబ్రవరి 18న లోక్‌సభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.
- 2014, ఫిబ్రవరి 20న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది.
- 2014, మార్చి 1న రాష్ట్రపతి సంతకం చేశారు
- 2014, మార్చి 2న కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. తెలంగాణ బిల్లు చట్టబద్ధమైంది
- 2014, మార్చి 4న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినం 2014, జూన్ 2 అని ప్రకటించింది.
- 2014, జూన్ 2న నూతన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్


## విద్య, ఉద్యోగ సమాచారం

### వాటర్‌వేస్‌లో..
**ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 37
- పోస్టులు: అసిస్టెంట్ డైరెక్టర్, జేఏవో, డ్రైవర్, స్టోర్ కీపర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 15
- వెబ్‌సైట్: https://iwai.nic.in

### టెక్నీషియన్లు..
**బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా (బీఈసీఐఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 68
- పోస్టులు: ల్యాబ్ టెక్నీషియన్, టెక్నీషియన్, టెక్నీషియన్ (పర్‌ఫ్యూజన్ టెక్నాలజీ)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఆగస్టు 19
- వెబ్‌సైట్: https://www.becil.com

### కానిస్టేబుల్ పోస్టులు..
**ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్)లో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 819
- పోస్టులు: కానిస్టేబుల్ (కిచెన్ సర్వీసెస్)
- అర్హతలు: పదోతరగతితోపాటు ఫుడ్ ప్రొడక్షన్ లేదా కిచెన్ సంబంధించిన కోర్సు చేసి ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 2 నుంచి
- చివరితేదీ: అక్టోబర్ 1
- వెబ్‌సైట్: https://www.itbpolice.nic.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్
పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ : చరిత్ర, ఆధునిక భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పనామా కాలువ ఏ రెండు సముద్రాలను కలుపుతుంది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
జాగ్రఫీ ప్రాక్టీస్ బిట్స్



**1. ఆసియా ఖండంలో అతి చిన్న దేశం ఏది?**
1. న్యూజిలాండ్ 2. సింగపూర్
3. మాల్దీవులు 4. శ్రీలంక

**2. 'ఖాసీ', 'గారో' తెగలు ప్రధానంగా నివసించేది?**
1. కేరళ 2. మేఘాలయ
3. చోటా నాగపూర్ 4. నాగాలాండ్

**3. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద/పొడవైన నది?**
1. గోదావరి 2. కావేరి
3. పెన్నా 4. కృష్ణా

**4. 'డొగ్రి' భాషను మాట్లాడే ప్రాంతాలు?**
1. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ
2. మహారాష్ట్ర, కర్ణాటక
3. జార్ఖండ్, బీహార్
4. అస్సాం, ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలు

**5. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన జలపాతం ఉన్న దేశం?**
1. కెనడా 2. బ్రెజిల్
3. వెనెజులా 4. అర్జెంటీనా

**6. విస్తీర్ణంలో, జనాభాలో ప్రపంచంలో అతి చిన్న దేశం?**
1. టువాలు 2. నౌరు
3. వాటికన్ సిటీ 4. మొనాకో

**7. ప్రపంచంలో 60 శాతానికిపైగా సరస్సులు ఉన్న దేశం?**
1. చైనా 2. అమెరికా
3. కెనడా 4. ఆస్ట్రేలియా

**8. బ్యాంకాక్ ఏ నది ఒడ్డున ఉంది?**
1. లాస్ట్రాట్రా 2. కాజిల్
3. చావోప్రయ 4. ట్రీ

**9. పారిస్ ఏ నది ఒడ్డున ఉంది?**
1. లాస్ట్రాట్రా 2. ట్రీ
3. సెయిని 4. నేనా

**10. రోమ్ ఏ నది ఒడ్డున ఉన్నది?**
1. టాగస్ 2. ఎల్బీ
3. టైబర్ 4. స్పార్

**11. టోక్యో ఏ నది ఒడ్డున ఉంది?**
1. డార్లింగ్ 2. పొటామిక్
3. అరకావా 4. విటావా

**12. డీజిల్ లోకోమోటివ్స్ తయారు చేసే యూనిట్ ఎక్కడ ఉంది?**
1. చిత్తరంజన్ 2. వారణాసి
3. భోపాల్ 4. జంషెడ్‌పూర్

**13. తారాపూర్ ఉన్న రాష్ట్రం ఏది?**
1. తమిళనాడు
2. పశ్చిమబెంగాల్
3. ఉత్తర ప్రదేశ్ 4. మహారాష్ట్ర

**14. ఏ జిల్లా నుంచి స్వర్ణముఖీ నది ఉద్భవించింది?**
1. నెల్లూరు 2. కర్నూలు
3. చిత్తూరు 4. అనంతపురం

**15. మౌంట్ ఎవరెస్టు ఎత్తు ఎంత?**
1. 6127 మీటర్లు
2. 8848 మీటర్లు
3. 6512 మీటర్లు
4. 7672 మీటర్లు

**16. ఇథియోపియా పాత పేరు?**
1. కంపూచియా 2. అబిసీనియా
3. పర్షియా 4. బెచు అవాలాండ్

**17. కృష్ణా, గోదావరి నదుల డెల్టా మధ్య ఉన్న సరస్సు?**
1. పులికాట్ సరస్సు
2. కొల్లేరు సరస్సు
3. రామప్ప సరస్సు
4. హంసల సరస్సు

**18. కింద ఏ జలసంధి ద్వారా యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ దేశాలు కలుపబడుతున్నాయి?**
1. డేవిస్ జలసంధి
2. డెన్మార్క్ జలసంధి
3. డోవర్ జలసంధి
4. జిబ్రాల్టర్ జలసంధి

**19. కింది వాటిలో ఒంగె జాతి ప్రజలు ఏ కేంద్ర పాలిత ప్రాంతంలో నివసిస్తున్నారు?**
1. అండమాన్, నికోబార్ దీవులు
2. దాద్రా నగర్ హవేలీ
3. డామన్ డయ్యూ
4. లక్షదీవులు

**20. కింది వాటిలో ఏ నదీ తీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?**
1. గంగా 2. బ్రహ్మపుత్ర
3. యమున 4. గోదావరి

**21. 'గార్లాండ్ కెనాల్ ప్రాజెక్ట్' ఏ ప్రాంతాల్లోని నదులను కలుపుతుంది?**
1. తూర్పు, పశ్చిమ భారతదేశాన్ని
2. ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని
3. ఉత్తర భారతదేశం
4. దక్షిణ భారతదేశం

**22. ఆసియాలో ప్రఖ్యాతి గాంచిన ఒక సరస్సు ఉత్తర తీరం అత్యధిక విలువైన రాగి నిధులతో సమృద్ధిగా ఉంది. అది 'సి' ఆకారంలో కనిపిస్తుంది. అది ఏది?**
1. కజకిస్థాన్‌లోని బల్ఖాష్ సరస్సు
2. రష్యాలోని బైకాల్ సరస్సు
3. కాంబోడియాలోని టోన్‌లిన్ సరస్సు
4. ఇరాన్‌లోని యురేమియా సరస్సు

**23. పనామా కాలువ ఏ రెండు సముద్రాలను కలుపుతుంది?**
1. అట్లాంటిక్ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రం
2. అట్లాంటిక్ మహాసముద్రం, ఎర్ర సముద్రం
3. అట్లాంటిక్ మహాసముద్రం, మధ్యధరా సముద్రాలను
4. ఎర్ర సముద్రం, పసిఫిక్ మహాసముద్రాలను

**24. యూఎస్ఏలోని ఫిలడెల్ఫియా పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?**
1. డెలావేర్ 2. హడ్సన్
3. టైబర్ 4. డార్లింగ్

**25. టోక్యో పట్టణం ఏ నది ఒడ్డు ఉంది?**
1. డార్లింగ్ 2. టైబర్
3. డాన్యూబ్ 4. అరకావా

**26. మిడ్‌నైట్ సన్ అని ఏ దేశానికి పేరు?**
1. నార్వే 2. డెన్మార్క్
3. ఫిన్‌లాండ్ 4. థాయ్‌లాండ్

**27. గ్రాండ్‌కాన్యన్ ఏ దేశంలో ఉంది?**
1. యూఎస్ఏ 2. యూకే
3. ఆస్ట్రేలియా 4. ఈజిప్ట్

**28. తెల్ల కలువ ఏ దేశ జాతీయ చిహ్నం?**
1. బెల్జియం 2. కెనడా
3. స్పెయిన్ 4. నార్వే

**29. ల్యాండ్ ఆఫ్ రైజింగ్ సన్ అని ఏ దేశానికి పేరు?**
1. నార్వే 2. థాయ్‌లాండ్
3. ఫిన్లాండ్ 4. జపాన్

**30. అహ్మదాబాద్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?**
1. సబర్మతి 2. సరయు
3. మహానది 4. గంగా

**31. అయోధ్య నగరం ఏ నది ఒడ్డున ఉంది?**
1. సబర్మతి 2. సరయు
3. మహానది 4. గంగా

**32. కటక్ పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?**
1. సబర్మతి 2. సరయు
3. మహానది 4. గంగా

**33. హరిద్వార్ ఏ నది ఒడ్డున ఉంది?**
1. సబర్మతి 2. మహానది
3. సరయు 4. గంగా

**34. విజయవాడ ఏ నది ఒడ్డున ఉంది?**
1. కృష్ణా 2. గోదావరి
3. పెన్నా 4. మంజీర

**35. వాల్ స్ట్రీట్ ఏ పట్టణంలో ఉంది?**
1. పారిస్ 2. న్యూయార్క్
3. చికాగో 4. మాస్కో

**36. ప్రపంచంలో అతి పెద్ద మ్యూజియం?**
1. బ్రిటిష్ మ్యూజియం
2. న్యూయార్క్ మ్యూజియం
3. టోక్యో మ్యూజియం
4. మాస్కో మ్యూజియం

**37. ప్రపంచంలో అత్యంత పొడవైన నది?**
1. నైలు 2. గంగా
3. అమెజాన్ 4. బ్రహ్మపుత్ర

**38. ప్రపంచంలో అత్యంత పొడవైన గోడ ఏ దేశంలో ఉంది?**
1. జర్మనీ 2. చైనా
3. రష్యా 4. జపాన్

**39. ప్రపంచపు చక్కెర గిన్నె అని ఏ దేశాన్ని అంటారు?**
1. బెల్జియం 2. ఆస్ట్రేలియా
3. క్యూబా 4. చైనా

**40. ఐరోపా క్రీడా స్థలం అని ఏ దేశాన్ని అంటారు?**
1. స్విట్జర్లాండ్ 2. ఇటలీ
3. బెల్జియం 4. జర్మనీ

**41. ఉదయించే 'సూర్యుని భూమి' అని ఏ దేశాన్ని అంటారు?**
1. క్యూబా 2. జర్మనీ
3. జపాన్ 4. థాయ్‌లాండ్

**42. 'పవిత్ర భూమి' అని దేన్ని అంటారు?**
1. రోమ్ 2. వాటికన్ నగరం
3. జెరూసలెం 4. స్టాక్‌హోం

**43. ఏ దేశంలో లోతైన మెట్రోస్టేషన్ ఉంది?**
1. రష్యా 2. చైనా
3. థాయ్‌లాండ్ 4. యూఎస్ఏ

**44. న్యూయార్క్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?**
1. సైని 2. నైలు
3. టిస్టా 4. హడ్సన్

**45. ప్రపంచంలో అత్యంత పెద్ద నౌకాయాన కాలువ?**
1. పనామా కాలువ 2. కిల్ కాలువ
3. సూయజ్ కాలువ 3. సూ కాలువ

**46. గోల్డన్ గేట్ పట్టణం?**
1. శాన్ ఫ్రాన్సిస్కో 2. న్యూయార్క్
3. అట్లాంటా
4. వాషింగ్టన్ డీసీ

**47. 'మార్నింగ్‌సన్' అని పిలిచే దేశం?**
1. కెనడా 2. కొరియా
3. నార్వే 4. థాయ్‌లాండ్

**48. ఆసియాన్ సభ్య దేశం కాని దేశం ఏది?**
1. భారతదేశం 2. ఇండోనేషియా
3. సింగపూర్ 4. మలేషియా

### జవాబులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 1 | 4. 1 | 5. 3 | 6. 3 | 7. 3 |
| 8. 3 | 9. 3 | 10. 3 | 11.3 | 12.2 | 13. 4 | 14. 3 |
| 15. 2 | 16. 2 | 17. 2 | 18. 3 | 19. 1 | 20. 1 | 21. 1 |
| 22. 1 | 23. 1 | 24. 1 | 25. 4 | 26. 1 | 27. 1 | 28. 2 |
| 29. 4 | 30. 1 | 31. 2 | 32. 3 | 33. 4 | 35. 2 | 36. 2 |
| 37. 1 | 38. 2 | 39. 3 | 40. 1 | 41. 3 | 42. 3 | 44. 4 |
| 45. 1 | 46. 1 | 47. 2 | 48. 1 | | | |

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

**1. రుతుపవన ఆరంభ వర్షాన్ని 'తొలకరి జల్లులు' అని ఏ రాష్ట్రంలో పిలుస్తారు?**
1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ
3) కర్ణాటక 4) కేరళ

**2. భారతదేశ శీతోష్ణస్థిని మౌలికంగా ఎలా చెప్పవచ్చు?**
1) అయన రేఖా శీతోష్ణస్థితి
2) ఉప అయన ఉష్ణమండల శీతోష్ణస్థితి
3) ఉష్ణమండలి రుతుపవన శీతోష్ణస్థితి
4) సమశీతల శీతోష్ణస్థితి

**3. నైరుతీ రుతు పవనాలు మొదట ప్రవేశించే ప్రాంతం?**
1) మలబార్ తీరం
2) కొంకణ్ తీరం
3) కోరమండల్ తీరం
4) సర్కార్ తీరం

**4. నైరుతీ రుతుపవనాల సమయంలో వర్షం పొందని ప్రాంతం ఏది?**
1) జైపూర్ 2) తంజాపూర్
3) జబల్‌పూర్ 4) కొచ్చిన్

**5. భారతదేశంలో రుతుపవనాలు రావడానికి అతి ముఖ్యమైన కారణం?**
1) ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశం మధ్య ఉష్ణోగ్రతా వైవిధ్యం
2) భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్నందు వల్ల
3) భారతదేశం, హిందూ మహాసముద్రం మధ్య ఉష్ణోగ్రతా వైవిధ్యం
4) వేసవి శీతాకాలాల ఉష్ణోగ్రతల మధ్య భేదం

**6. ఉత్తరప్రదేశ్‌లో వీచే వేడి పవనాలను ఏమని పిలుస్తారు?**
1) నార్వెస్టర్లు
2) మ్యాంగో షవర్స్
3) అంధీస్ 4) టోర్నడో

**7. శీతాకాలంలో భారతదేశంలో వచ్చే వర్షాలకు కారణం?**
1) చక్రవాతాలు
2) పశ్చిమ విక్షోచాలు
3) సంవహనమాలు
4) కుంభవృష్టి వర్షాలు

**8. భారతదేశంలో పశ్చిమ అలజడుల వల్ల ఎక్కువగా వర్షపాతం పొందే ప్రాంతం?**
1) సట్లెజ్ – యమున మైదానం
2) చంబల్ –యమున మైదానం
3) పశ్చిమ రాజస్థాన్
4) కశ్మీర్ లోయ

**9. 'అక్టోబర్ హీట్'కు కారణం ఏమిటి?**
1) బెంగాల్ మైదాన ప్రాంతంలో అక్టోబర్‌లో వాతావరణంలో ఆర్ద్రతా పరిమాణం అధికంగా ఉండటం
2) పొడి, వేడి వాతావరణం
3) పవనాల వేగం తక్కువగా ఉండటం
4) గంగా మైదానంలో ఏర్పడే అల్పపీడన ద్రోణి

**10. మేఘాలయలోని అత్యధిక వర్షపాతం సంభవించే మాసిన్‌రాం ఏ కొండల్లో ఉంది?**
1) నాగా కొండలు
2) మిష్మీ కొండలు
3) ఖాసీ కొండలు
4) సాత్పురా కొండలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1–2 | 2–3 | 3– 1 | 4–2 |
| 5–3 | 6–3 | 7–2 | 8–1 |
| 9–1 | 10–3 | | |